‘ఆమె’ అంటే ‘ఆకాశంలో సగం’ అనేవారు ఒకప్పుడు.. కానీ ఇప్పుడు దాని పరిధి విస్తృతమైంది. ‘ఆమె’ ఇప్పుడు ‘సగం’ మాత్రమే కాదు.. ‘సర్వం’. ‘వినాస్త్రీయా జననం నాస్తి. వినాస్త్రీయా గమనం నాస్తి. వినాస్త్రీయా సృష్టి యేవ నాస్తి’ అన్నారో కవి. ‘స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే సృష్టే లేదు’ అంటూ ‘ఆమె’కున్న పరమార్థాన్ని విశదీకరించారాయన. కానీ పురుషాధిక్య సమాజంలో వారి మనుగుడ అనేక సవాళ్లను ఎదుర్కోక తప్పడం లేదు. ఎక్కడో ఏ మూలనో నిత్యం మహిళలకు అన్యాయానికి గురైన వార్తలు మనం వింటూనే ఉన్నాం. అలాంటి వారికి బాసటగా నిలిచేందుకు.. వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు  నడుం బిగించాడో మేధావి. ఆడబిడ్డలకు ఆత్మబంధువులా.. నాడు పాఠాలు నేర్పిన ఆ చేతులే నేడు ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయి. సఖి జాతీయ మహిళా మండలి స్థాపించి నిరుపేద, అభాగ్య, వితంతు, దివ్యాంగులకు పెద్దదిక్కుగా మారాడు. మహిళా మండలి స్థాపించి ఏడాది కాలంలోనే దాదాపు 1200 కుటుంబాలకు చేయూత అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నిస్వార్థ సేవా కార్యక్రమాలు చేయడంలో ఒకే ఒక్కడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇంతకీ ఆయన ఎవరో కాదు **సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ.** సఖి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలపై కెరటం న్యూస్ ప్రత్యేక కథనం..

శామ్, డిసెంబర్16
(కెరటం ప్రతినిధి)



# ఆడబిడ్డలకు ఆత్మబంధువు నరాల..

## సఖి జాతీయ మహిళా మండలి స్థాపించి మహిళలకు బాసట



- నాడు పాఠాలు నేర్పిన ఆ చేతులే నేడు ఎంతో మందికి అండ..
- మన దేశంతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాల్లోనూ సేవలు
- నిరుపేద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, అనాథ బాలికలకు పెద్దదిక్కు
- మహిళా మండలి ఆధ్వర్యంలో దాదాపు 1200 కుటుంబాలకు చేయూత
- వేలాది మందికి నిత్యావసర సరుకులు, మెడిసిన్స్, వీల్‌చైర్లు పంపిణీ
- నిస్వార్థ సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఒకే ఒక్కడిగా గుర్తింపు
- వ్యవసాయ కుటుంబంలో పుట్టి పరిఢవిల్లిన దివిటీ మన ‘నరాల’
- ఆడబిడ్డలకు నావంతు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడమే లక్ష్యం
- సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ











**అసలు ఎవరు ఈ 'నరాల'.. ?**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ పార్టీ పేరెత్తినా కీలకంగా వ్యవహరించే ఎవరో ఒక వ్యక్తి గుర్తుకొస్తారు.అయితే ఇదే కోవలో తాజాగా వైఎస్ఆర్ టీపీ పేరెత్తగానే నరాల సత్యనారాయణ స్ఫురణకు వస్తారు. మరి అలాంటి వ్యక్తి పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవాలన్న ఆకాంక్ష ఎవరికి మాత్రం ఉండదు.! పాయపూర్‌లో సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రీరాములు, లక్ష్మి దంపతులకు చివరి సంతానంగా 1975 డిసెంబర్ ఒకటో తేదీన జన్మించిన పుత్రుడే నరాల సత్యనారాయణ. ఇతనికి ఒక సోదరుడు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. మట్టిలోనే మాణిక్యాలు దొరుకుతాయన్నట్లు నిరుపేద కుటుంబంలో పుట్టిన సత్యనారాయణ నాడు పదో తరగతి వరకు కల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు. కల్లూరు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. ఆ తర్వాత కొత్తగూడెంలో డిగ్రీ(బి.ఎ)విద్యను పూర్తి చేశాడు. అనంతరం వరంగల్ కాకతీయ యూనివర్సిటిలో ఎంఏ విద్యను అభ్యసిం చాడు. 2004లో పద్మావతితో వివాహం జరగ్గా వారికి సాయి నేహశ్రీ, శ్రీరామ్ అనే కుమార్తె, కుమారుడు కలిగారు.

**ఖండాంతరాలు దాటిన సేవలు..**

సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఒక్కడితో మొదలైన సఖి జాతీయ మహిళా మండలి తెలుగు రాష్ట్రాలతో పాటుగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సేవలు కొనసాగిస్తోంది. ఒక్క మన దేశంలోనే కాదు ఖండాంతరాలు దాటి ఆస్ట్రేలియా, అమెరికా, సింగపూర్‌తో పాటు ఇతర ప్రపంచ దేశాల్లోనూ ఎంతో మందికి బాసటగా నిలుస్తోంది. ఆయా దేశాల్లోనూ వేలాది మంది మహిళామణులు వాలంటీర్లు ఈ సఖి జాతీయ మహిళా మండలిలో పనిచేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఏ మూలన ఏ స్త్రీకి అన్యాయం జరిగినా వెంటనే వారికి ఈ సఖి బాసటగా నిలవడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడి ఆ స్త్రీకి చేయూతగా నిలుస్తోంది.

**మహిళల సేవలకు ప్రోత్సాహకంగా...**

వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వారికి అవార్డులను అందజేస్తూ వారిలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపుతున్నారు. సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో దేశంలో సేవా కార్యక్రమాలతో పాటు సమాజ హితం కోసం పనిచేస్తూ వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచే వారికి సేవా రత్న, సేవా మిత్ర, సేవా వజ్ర, ఉగాది పురస్కార్, శ్రీమతి సరోజినీ నాయుడు లైఫ్ టైమ్ ఎచ్ఛీవ్‌మెంట్ అవార్డులు అందజేస్తున్నారు. అంతేకాకుండా మహిళలకు ఎంతో ప్రత్యేతను ఇచ్చే పండుగలను సైతం సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వాటిల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంతో పాటుగా బతుకమ్మ, వినాయక చవితి ఉత్సవాల్లో మహిళలకు చీరెలు పంపిణీ చేయడం, చర్చీలలో నిరుపేద మహిళలను గుర్తించి వారికి సైతం నిత్యావసర సరుకులు అందజేయడంతో పాటుగా చీరెలు వంటివి అందజేస్తున్నారు మన నరాల సత్యనారాయణ. అంతేకాదు మహిళలకు వనభోజనాలను సైతం ఏర్పాటు చేస్తూ.. వారికి సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ.. వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నారు.

**సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఎన్నో..**

దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు, అనాథ బాలబాలికలకు, వృద్దులకు, దివ్యాంగులకు, వితంతువులకు, పేదరికంలో ఉండి ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న వారికి, ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న వారికి, జీవన మనుగడ కష్టతరంగా మారిన వారికి సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ బాసటగా నిలిచారు. సఖిలో పనిచేస్తున్న వాలంటీర్ల సహకారంతో వారికి బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు, మెడిసిన్స్, వీల్‌చైర్‌లు, చీరెలు, రగ్గులు, దుప్పట్లు, స్వెటర్లు వంటివి అందజేస్తూ.. అభాగ్యులకు అండగా నిలబడింది. ఇలా దాదాపు 1200 కుటుంబాలకు చేయూత అందించిన తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాదు భార్యభర్తల మధ్య వచ్చే చిన్న చిన్న వివాదాలను సైతం కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించి వారిని తిరిగి సంతోషంగా జీవించేలా చేస్తున్నారు. మద్యానికి బానిసలుగా మారుతున్నారని భావించి దాదాపు 200 గ్రామాల్లో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో బెల్ట్‌షాపులు లేకుండా తొలగించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దాదాపు 600 మందికి పైగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేక మధ్యలోనే చదువు మానేసిన దాదాపు 87మందిని సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచితంగా ఆయా స్కూళ్లు, కాలేజీల్లో చదివిస్తున్నారు. వరదలు, తుఫాన్లు వచ్చిన సమయంలో వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటుగా నిత్యావసర సరుకులు సైతం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మణుగూరు, ఇల్లందు ప్రాంతాల్లో క్యాన్సర్‌తో బాధపడుతున్న 80మంది రోగులను గుర్తించి వారికి సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో తన వంతు చేయూత అందించారు నరాల సత్యనారాయణ.





